# పెళ్ళిచూపులు తన్మయత్వం

డా॥ మంతెన సూర్యనారాయణరాజు

"అబ్బాయ్ ఘటికాచలం... నిన్నే! తొందరగా తయారవ్వు. తెల్లారి లేచాక ఎవడైనా పెళ్ళి చూపులకెళ్ళడమంటే ఎగిరి గంతేస్తారు. నువ్వేంటి ముద్దపప్పులాగా ఆ.. తయారవుతా అంటూ తాత్సారం చేస్తున్నావు. పదిగంటలకు దుర్ముహూర్తం వచ్చేస్తుంది. వింటున్నావా... నీకే చెబుతుంటా'' అన్నాడు కొడుక్కి వినబడేలా పూర్ణానందం.

ఎన్నిసార్లు పిలిచినా ఘటికాచలంలో చలనం లేదు. దేనికీ ఉత్సాహం, ఉరుకులు పరుగులు వంటి విశేష లక్షణాలేమీ కనిపించవు. కాలానికి అతీతమ్మైన వ్యక్తి. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పదికిలోమీటర్ల దూరం రోజూ వెళ్ళి పనిచేసి తిరిగి రావడమే కాదు, సాఫ్ట్‌నేచర్ కలిగిన యువకుడు. నగర జీవితం నచ్చని వ్యక్తి. అనేక పర్యాయాలు పూర్ణానందం పిలవగా పిలవగా ఘటికాచలం తొమ్మిదింటికి టక్ చేసుకుని, టై కట్టుకుని బూట్ లేసులు బిగించుకుని తండ్రి దగ్గరకొచ్చారు.

అతని తల్లి అఖిలమ్మ భర్త దగ్గరకొస్తూ "అబ్బాయికి పెళ్ళికళ వచ్చేసిందండీ! ఆ టీవీ అదీ చూస్తుంటే మన పెళ్ళినాడు మీరూ ఇలాగే రొమేంటిక్‌గా ఎంతో చలాకీగా ఉండేవారు'' అంది సిగ్గుపడిపోతూ.

"ఇంక ఆపుతావా! ముందు మాకు ఎదురురా! నడవరా! అఖిలా నువ్వు కూడా వస్తే బాగుండేది. జాగ్రత్త!'' అన్నాడు పెళ్ళాన్ని చూస్తూ.

ఘటికాచలం తండ్రితో "చెప్పింది చాలుగాని నడవండి. పదింటికే రాహుకాలం యమగండం దుర్ముహూర్తమొస్తుందనో అన్నారుగా'' అన్నాడు.

పూర్ణానందం పై పంచె భుజాన వేసుకుంటూ ఈ పేరయ్య దార్లో వచ్చి కలుస్తానన్నాడు. బస్సు స్టాండు దగ్గరుంటాడా లేక వస్తూ దార్లో దర్శనమిస్తాడో తెలీకుండా వుంది అన్నాడు. అంతలోనే ఎండలో బర్రె గొడ్డులా ఒగుర్చుకుంటూ పెళ్ళిళ్ళ పేరయ్య వస్తూ... "అయ్యా పూర్ణానందంగారూ రెడీ అయ్యారా!'' అని అడిగాడు.

ఘటికాచలం "మీ గురించే అనుకంటున్నాం. ఇక మీదే ఆలస్యం. నాన్నా మళ్ళీ మనం ముగ్గురం. ముగ్గురూ కలిసి వెళ్ళకూడదనే సెంటిమెంటు పెడతాడుగా...!'' అన్నాడు.

"అవున్రోయ్ ఘటికాచలం. మీ అమ్మని తీస్కెళితే అన్ని విధాలా బాగుండేది. వద్దులే అది ఇప్పుడు రమ్మంటే చీర సింగారించుకుని పెళ్ళి చూపులకు బయల్దేరేసరికి పుణ్యాకాలం కాస్తా అయిపోతుంది. ఏ చేసేదిప్పుడు''

"బాబాయ్‌ని పిలు పక్క పోర్షన్‌లో పేపర్ చదువుకుంటున్నాడు. నువ్వు పిలువు''

"అలాగే...! తమ్ముడూ నువ్వు ఘటికాచలం పెళ్ళి చూపులకు వెళ్తున్నాం రావాలి. నీడ్రెస్సు కూడా నా డ్రెస్సుకన్నా బాగుంది. వర్జ్యం వచ్చేలా వుంది. బయల్దేరు'' అన్నాడు పూర్ణానందం.

భార్యను గ్లాసుతో మంచి నీళ్ళు తెమ్మని సదానందం ఆమె తెచ్చిన నీళ్ళు తాగి "సరే నడవండైతే!'' అన్నాడు.

వీధిలో వెడుతున్న ఆటోని పిల్చి నలుగురూ ఎక్కి సర్దుకుని కూర్చున్నారు. పెళ్ళిళ్ళ పేరయ్య డ్రైవర్

పక్కన కూర్చున్నాడేమో వాడి దగ్గర్నుంచి వస్తున్న చెమట కంపుకు అంగ వస్త్రంతో ముక్కు మూసుకుంటు న్నాడు.

శుభముహూర్త ఘడియల్లోనే అరగంటలో పెళ్ళి కుమార్తె వాళ్ళ ఇంటిముందు నలుగురు వ్యక్తులూ దిగారు.

అప్పటికే పిల్ల తల్లిదండ్రులు సోమేశం, భాగ్యమ్మ ఇంకా అమ్మాయి మేనమామలు మరికొందరు ఆడ వాళ్ళు నవ్వుతూ కాళ్ళు కడుక్కోవడానికి నీళ్ళు అందిం చారు.

పెళ్ళిచూపుల తంతు తొందర తొందరగా జరిగే ప్రయత్నాలు ఊపందుకున్నాయి. కాఫీ ఫలహారాల కార్యక్రమం, ఉభయ కుశలోపరి పలకరింపులు గబ్రా తొందరగానే ముగిసాయి. ఘటికాచలం తండ్రి అమ్మా యిని తీసుకురండని చెప్పాడు.

పిల్ల తల్లి భాగ్యమ్మ వదినగారు రాలేదేంటి అన్నయ్య గారూ అని అడిగింది. అందుకు సదానందం వదినకు ఆరోగ్యం బాగుండలేదని చెప్పాడు. పిల్లని చక్కగా అలంకరించి నలుగురాడాళ్ళు తీసుకొచ్చారు. ఆ అమ్మాయి సిగ్గుతో వంచిన తల ఎత్తనేలేదు. ఆనందం సోదరులకు ఆ అమ్మాయి బాగా నచ్చింది.

ఘటికాచలం ఆ అమ్మాయి ముఖం చూడలేదు. పెళ్ళికుమార్తె తలెత్తి ఒక్కసారి చూసి, మళ్ళీ దించేసు కుంది. చూడచక్కని రూపం. పేరయ్య ఇద్దరూ ఏవో మాట్లాడుకుంటున్నారు.

పూర్ణానందం ''అబ్బాయ్ పేరయ్యతో నువ్వు కబు

## ప్రకృతి

ఉషోదయంలో సుప్రభాత గీతమై
వినిపించాలని గుడిగంటలు మ్రోగాయి
చిరుచీకట్లు తొలగించుకొని
ఇంటిముంగిట్లో తొలికిరణం
కాంతి రేఖలు విరజిమ్ముతుంటే
విరిసే మందారాలు - కురిసే మంచు బిందువులు
గూడు విడిచి రివ్వున ఎగిరే గువ్వలు
పారపలుగూ చేతబూనిన రైతన్నలు
తెల్లవారిందంటూ మేలుకొలుపులు పాడే
పశుపక్ష్యాదులతో
ఉషోదయానికి స్వాగతం పలుకుతూ
చిరుగాలి స్వచ్ఛంగా పలుకరిస్తుంటే
ప్రతి ఉదయం అందంగా కనిపిస్తుంది.
సంధ్యాపొద్దు వాలిపోగానే
నింగిలో మేఘాలు నెమ్మదిగా కదులుతూ
గోధూళివేళ పయ్యావుల తీసే పరుగులు
పూలతోటపై చల్లగాలి
షికార్లు కొడుతుంటే
పక్షులన్నీ కిలకిలారావాలతో
గూటికి చేరేవేళ
మల్లె, జాజీ మొగ్గలు విచ్చుకొని
పరిమళాలు వెదజల్లుతుంటే
సంధ్యగాలి తగిలి
గిలిగింతలు పెడుతుంటే
బారులు తీరిన
కొంగలు-బాణంలా దూసుకుపోతూ
ఆకాశానికే అందాన్నిస్తే
పంట చేలో పల్లెపడతులంతా
కూనిరాగాలు తీస్తూ వయ్యారంగా నడిచివస్తుంటే
మనసు పులకించేవేళ
ప్రకృతి సోయగాలన్నీ చూస్తుంటే
నిశ్చలమైన నదిలా - నిర్మలమైన మనసుతో
ప్రకృతిని చూసి పరవసించిపోతుంది

తాటికోల పద్మావతి

## చిన్నిగాయాలు

**త**న్ను రక్షించుకోడానికి
వృక్షాల్ని పెంచుకుంటుంది భూమి
తను చనిపోయేందుకు
ఆ చెట్లను నరుకుతాడు మనిషి

అగ్రకులాల వాడు
కులపట్టింపుల్లేవంటే
ఆదర్శ పురుషుడు
అదే నిమ్నజాతివాడంటే
ఆశబోతు

చిన్నప్పుడు వాడ్ని చూసి
వాళ్ళు మురిసిపోయారు
పెద్దయ్యాక వాడు
వాళ్ళని మరచిపోయాడు

రాత్రి పవళింపుసేవ
ఉదయాన్నే సుప్రభాతసేవ
మరి
అర్ధరాత్రి మొక్కుల గతి?

ఆంగ్లపదంలేకుండా
అచ్చతెలుగు మాట్లాడ్డం కష్టం
అవినీతి లేకుండా
ప్రభుత్వం నడవడం
అంతకన్నా కష్టం

వలువల అందాల్ని చూస్తే
ఏమీకాదు తప్పు
దాగిన అందాల్ని ఊహిస్తేనే
ముంచుకొస్తుంది ముప్పు

అయినాల కనకరత్నాచారి

ర్లెప్పుడైనా చెప్పుకోవచ్చు. అమ్మాయినేమైనా అడగాలనుంటే అడుగు'' అన్నాడు.

వెంటనే ఘటికాచలం ''నీ పేరు? ఎంత వరకు చదువుకున్నావ్'' అని అడిగాడు.

అతను అడిగిన దానికి ఏకకాలంలో ''పేరు శాంభవి. చదువు బి.ఎస్.సి'' అని ఆగిపోయింది.

ఈసారి పెళ్ళిళ్ళ పేరయ్య కలుగజేసుకుంటూ ''బాబూ నువ్వు ఎటువంటి మొహమాటంపడకుండా ఆ అమ్మాయతో మనసు విప్పి మాట్లాడుకోదలిస్తే అలా గదిలోకి వెళ్ళి మాట్లాడు. శాంభవీ నువ్వూ వెళ్ళమ్మా!'' అన్నాడు.

శాంభవి తల్లిదండ్రులు, ఆమె మేనమామలు కూడా అవును మాట్లాడేదుంటే మాట్లాడుకోండి తప్పులేదు. కాలానుగుణ్యంగానే మనం కూడా వ్యవహరించాలి అంటూ వంతపాడారు. శాంభవిముందు తాను గదిలోకి వెళ్ళింది.

ఘటికాచలరావు వెనకే వెళ్ళాడు. తలుపులు దగ్గరగా తానే వేశాడు. ఎలా మొదలుపెట్టాలి అని ముందుగా తానే ధైర్యం చేసి ''మీ ఇంట్లో నీకు మర్యాద అనుకోక పోతే అలా కూర్చో శాంభవీ! మనం ఇంకా భార్యాభర్తలం కాలేదు గనుక మనసు విప్పి మాట్లాడుకుందాం!'' అన్నాడు ఘటికాచలం.

అతను సోఫాలో కూర్చున్నాడు. అతనికి కొద్దిగా దూరంగా తలుపుచాటున నిలబడింది శాంభవి. అమ్మో! ఏమో అనుకున్నాను, ఈయన మాటకారేనను కుంది. విషయం నాన్చడమెందుకని ''పెళ్ళి గురించి నీ అభిప్రాయం'' సూటిగా అడిగాడు.

''ఇద్దరు వ్యక్తులమధ్య ఆత్మీయతను పంచుకోవడం, పరస్పర అవగాహన''

''గుడ్. మాది ఉమ్మడి కుటుంబం నీకూ, నాకూ ప్రత్యేకంగా గది ఉండదు. ఉన్నదే నాలుగు గదుల కొంప. మధ్య చిన్న కామన్ హాల్. ముద్దూ ముచ్చట్లకు మరుగుండదు. ''నాకు అందరితో కలిసి ఉండటమే ఇష్టం'' శాంభవి జవాబు చెప్పింది.

''ఏదో అనాలని మాటవరసకు అంటున్నావు. కనీసం సంసారం చెయ్యాలన్నా...''

''మీరు మరింకేం చెప్పొద్దు. శారీరక సుఖం కోసం నేను తపించను. మంచి భార్యగా, అంతకుమించి మీ అమ్మానాన్నలకు మంచి కోడలిగా ఉండాలనుకుంటా!''

''గుడ్ నామీద ఎన్నో బరువు బాధ్యతలున్నాయి. చదువుకైన ఖర్చు కొంత తీర్చాల్సిన అప్పు రెండు లక్షల

దాకా ఉండొచ్చు. నీ సరదాలు తీర్చాలన్నా, నగలు, బట్టలు కొనడానికి కొద్దిగా ఇబ్బంది పడాల్సి వస్తుంది. మా నాన్న అన్నదమ్ములు నలుగురు. నలుగురికీ నాలుగు గదులు మాత్రమే ఉన్నాయి. చిన్న పెరడు. అక్కడే నాలుగు పొయ్యిలు, గ్యాస్ కనెక్షన్లు ఉన్నా యనుకో. హాల్లో ఒకరి తర్వాత ఒకరు భోజనాలు'' అంటూ తన ఇంటి తాలూకు భోగట్టా ఆమెకు చెప్పాడు.

''నాకు మీతో ఎలాంటి జీవితాన్నైనా ఆనందంగా గడపడం ఇష్టమేనండి''

''నువ్వు నాకు నచ్చావు! ఎందుకైనా మంచిది ఒకటికి రెండుసార్లు పునరాలోచించుకుని ఒక నిర్ణయానికి రా! ఆ తర్వాత బాధపడ్డా ప్రయోజనం ఉండదు'' అన్నాడు ఘటికాచలం.

నాకిష్టమేనన్నట్లు తలాడించింది శాంభవి. తను అక్కణ్ణుంచి పెద్దలున్న హాల్లోకొచ్చాడు ఘటికాచలం.

❖ ❖ ❖

చుట్టాలు, మిత్రులు, పెద్దలు, పిన్నలు ఎందరో ఆ రెండు కుటుంబాల తాలూకు వ్యక్తుల కలయికతో ఆనందోత్సాహాల మధ్య శాంభవి ఘటికాచలరావుల పెళ్ళి కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది.

ఢిల్లీ కార్పొరేట్ ఆఫీసు నుండి బెంగుళూరు ట్రైనింగ్ కెళ్ళవలసినదని ఘటికాచలానికి కంపెనీకి ఇమెయిల్ వచ్చింది. కనీసం భార్యా భర్తల్ని ఒకటి చేయగల గర్భ దాన కార్యక్రమానికి అవాంతరం ఆదిలోనే ఏర్పడింది. ఆ మెయిల్ చూసుకొని మరునాడే ఘటికాచలం బెంగు

## కవాతుకు కళ్ళెం వేస్తేనే

దౌడుతీసే గుర్రం చేతిలో కళ్ళెం ఉండిపోతే
ఆశా రసాయన క్రియ
అద్భుత రసాన్ని ఆవిష్కరిస్తుంది
పళ్ళు రాలిపడతాయి
కాళ్ళు విరిగి మూలపడతాయి
ఒళ్ళు హూనమవుతుంది
కామన కంగాళీతో
కలేజా వాయు పదార్థంగా
అదృశ్యమవుతుంది
ఊపిరి రసాయన క్రియగా మారి
వాయులీనమై ఆలాపన చేస్తుంది
గుండె గదులు వ్యాకోచించి
అచ్చిరాని అధోలోకంలో
మాంసంగా అమ్ముడుపోతుంది
నిప్పులో పడి మాడుతున్న ఎండు మిరపకాయ
విడుదల చేసే ఘాటుగా ఉక్కిరి బిక్కిరి చేస్తుంది
ఊపిరితిత్తులు కోమాలోకి పోతాయి
విశృంఖల సుఖం
రోగసాగర బడబానలమై భగ్గుమంటుంది
ప్రశాంతతను ఆరోగ్యాన్నీ ఆహ్లాదాన్నీ
ఉత్సాహాన్నీ ఉప్పుపాతర వేస్తుంది
కండోముశాందోతో స్నేహంతో
కుస్తీకి దిగితే తప్ప
కామనకు చిరునామాయే మిగలదు
ఒళ్ళు అనారోగ్య కళ్ళంగా మారుతుంది
అతుకులకు లొంగని ఆశకు చిక్కితే
ఆనూపానూ గోవిందా
ఆశకు కళ్ళెం బిగిస్తున్నానంటూనే
ఆషాఢభూతివి కాకు
అయినావా అంతే సంగతులు
కదనుతొక్కే గుర్రం కదలికల ముద్రలకు
అదుపు తప్పిన కవాతుకు
తిమ్మరుసు ముద్రదగా మారు
ఆరోగ్య కామనా మృతాన్ని తాగు
ఆనందాన్ని జీవన సూత్రానికి
పడుగుపేకగా పేనుకో

వల్లభాపురం జనార్దన

ళూరు బయల్దేరాల్సి వచ్చింది. శాంభవి ఎటువంటి నిరాశా నిస్పృహలకు లోనుకాలేదు.

ఇంటి పనుల్లో అత్తగారికి, బంధుకోటికి సేవ చేస్తూ రాత్రి పది గంటల వరకూ నిద్రపోయేది కాదు. అత్తగారు ఆస్త్మా పేషెంటు. అందువల్ల ఆమె కాళ్ళ నొప్పులని బాధ పడుతుంటే ఆమెను తల్లిలా భావించి కాళ్ళుపట్టేది. వద్దంటూ అఖిలమ్మ వారించినా నాకు మా అమ్మ ఎంతో మీరూ అంతే అనేది.

శాంభవిని చూసి పూర్ణానందం ''అమ్మా నువ్వు మావాడితో కూడా బెంగుళూరు వెళ్ళుంటే పోయేది. అక్కడ మీ ఇద్దరూ చిలకా గోరింకల్లా ఖాళీ దొరికినప్పుడల్లా నాలుగు ప్రదేశాలూ చూసొచ్చేవారు అన్నాడు. మాయదారి ఇరుకుకొంప. వాడొచ్చినా మీ ఇద్దరి కోసం మరో గదన్నా లేని దయనీయ స్థితి మాది'' అంటూ వాపోయాడు.

తెలివిగా శాంభవి మావగారితో పరవాలేదు ''మావయ్యా! ఆయన ఆఫీసు పనిమీద అక్కడికి వెళ్ళారు. మధ్యలో నేనెందుకు వర్క్ డిస్టర్బెన్స్, ఆయన ఏకాగ్రతకు భంగం. నాకిప్పుడేం బాధ అనిపించట్లేదు. రేపు మా పెద్దమ్మ కొడుకు వరసకు అన్నయ్యా నన్ను తీస్కెళ్ళడానికి వస్తున్నాడు. ఇక్కడ మిమ్మల్ని అత్తగార్ని వదిలి వెళ్ళడం నాకు సుతేమిరా ఇష్టం లేదు'' అంది శాంభవి.

పూర్ణానందం చుట్ట వెలిగించి సుతకొరికి తుపుక్కున ఉమ్మి ''తప్పమ్మా! పెళ్ళి కూతురుగా వచ్చి ఇక్కడ ఎక్కువ రోజులు ఉండటం, ఉంచుకోవడం రెండూ

## ఎజెండా

ఎవడురా రాజు?
ఎవడురా బంటు?
మారిన ఈ కాలంలో
మనమంతా ఒకటే
ఎవడురా అధికారి?
ఎవడురా చప్రాసి?
పాలనలో మనమంతా
పనిచేసేవాళ్ళమే
ఎవడురా భూస్వామి?
ఎవడురా పాలేరు?
పరిణామ యుగంలో
ప్రజలంతా సమానమే
ఎవడురా పీఠాధిపతి?
ఎవడురా పాదసేవకుడు?
భగవంతుని సృష్టిలో
మనుషులంతా ఒకటే
ఎవడురా కుబేరుడు?
ఎవడురా కుచేలుడు?
ప్రపంచంలోని సంపదంతా
ప్రజలందరిదీ
కాలం పరిణామ
ఘంటిక మ్రోగిస్తున్నది
దేశం మానవతా విప్లవాన్ని
ఆహ్వానిస్తున్నది
ఇక ఎవడికి ఎవడూ
తలవంచే పనేలేదు
ఇక వచ్చేది నవయుగమే
నిటారుగా నిలబడు
శ్రమజీవనం మన పంథా
సమవాదం మన ఎజండా
అడుగు వెయ్యకు వెనుకకు
సాగుదాం రా కలిసి ముందుకు

డా॥ తిరునగరి

తప్పే! వెళ్ళిరామ్మా! మళ్ళీ ఆషాఢమాసం ప్రారంభమయ్యే ముందు ఒక్కసారి వచ్చి వెళ్లవుగాని. పెళ్ళయ్యిందన్నమాటేగానీ ఈ మూడు రోజులూ వాడక్కడా! నీవిక్కడా! కనీసం ఒకర్నొకరు సరిగ్గా చూసుకున్నారో లేదో అనుమానమే!

మాట్లాడుకున్నదీ పెద్దగా లేదు. ఈ చుట్టాల తాకిడితో వింత ఇల్లు. సంతగోలే ఈ మూడ్రోజులూ! పైగా మా అమ్మ తాలూకు చుట్టాల పుట్ట ఎక్కువ. ఉమ్మడి కుటుంబాలంటే ఈ రోజుల్లో అంతా ఆక్షేపించే వాళ్ళే! పైగా నీలాగా ఎక్కడో నూటికో కోటికో వీటిని ఇష్టపడే విశాల హృదయం గలవాళ్ళుంటారు.

ఈమధ్య ఇలా పెళ్ళిచేసుకోవడం, అలా వేరు కాపురం పెట్టేసుకోవడం. అదీగాక అత్తమామల్ని, ఆడబడుచుల్ని శత్రువులుగా భావించి మగణ్ణి చేతిలో కీలుబొమ్మలా మార్చిపారేయడం చూస్తున్నాం!'' అన్నాడు.

బెంగుళూరు క్యాంపు ముగించుకుని ఘటికాచలరావు ఇంటికొచ్చాడు. అఖిలమ్మ ''అబ్బాయ్ రెండ్రోజులు సెలవుపెట్టి అత్తారింటికెళ్ళిరా పిల్ల ఉసూరుమంటోంది'' అంది.

పూర్ణానందం అప్పుడే అక్కడికి వస్తూ ''కనీసం వీళ్ళ ఫస్టునైట్ ముచ్చటన్నా ఆ అమ్మాయికి దక్కలేదు. వెంటనే రెండు జతల బట్టలు సర్దుకుని బయల్దేరు'' అంటూ కొడుకుని తొందరచేశాడు.

''ఇవ్వాళ జాయినింగ్ రిపోర్టిచ్చి వర్క్ చేసి రేపు శనివారం, ఎల్లుండి ఆదివారం కదా! సెలవు అవసరం ఉండదులెండి'' అని జవాబిచ్చాడు.

## రెక్కలు

కుక్క
విశ్వాసం చూపేది
ఏదైనా
పెట్టినవాడికే
న్యాయం కుక్క
కారాదు

గాడిదని
గాడుగా
మార్చే
డియా
పెట్టాలోయ్ సొంత
మీడియా

చిలుక
కొట్టిన

ప్రజామహింద్రనా‌థ్

నీతి
తిన్నంతనే నీది
మిగిలింది ఇతరులది

తల్లో పేల్లు
పడితే దువ్వాలి
మనస్సు కుదుట
పడాలంటే నవ్వాలి
మనిషి పై ఏది
పడినా దుల్పేయాలి

కండగలవాడే
మనిషి కాడోయ్
మంచి అండగా
నిల్చువాడే మనిషోయ్
బలమైన ఏనుగు
ఊబిలో పడితే పీనుగు

ఎం.బలరాం

తండ్రి ''ఎప్పుడూ ఉండే ఆఫీసేగా! ఏం మనిషివిరా నువ్వు. పెళ్ళయ్యాక ఓ ముద్దూ ముచ్చటా తీర్చుకోవడానికైనా పెళ్ళాన్ని ఓ సినిమాకో షికారుకో తీస్కెళ్ళవా! నేను పెళ్ళైన కొత్తల్లో మూడు రాత్రులు ఇక్కడా, మూడు రాత్రులు అక్కడా అంటే మీ అమ్మమ్మగారి ఊళ్ళో ఎలా ఎంజాయ్ చేశాం! ఆ రోజులే వేరు''

''మీరింక ఆపుతారా! సిగ్గులేకపోతే సరి. నువ్వు రెండోపూట పర్మిషన్ పెట్టైనా బయల్దేరు'' అంది అఖిలమ్మ.

ఆఫీసులో జాయినింగ్ రిపోర్టు చేసి కనిపించి వెంటనే పర్మిషన్ లెటర్ పెట్టి అత్తారింటికి బైక్‌మీద బయల్దేరాడు ఘటికాచలరావు. గంటలోపునే అత్తింట్లో అడుగు పెట్టాడు. కొత్తల్లుణ్ణి చూసి సోమేశం, భాగ్యమ్మ దంప తులు ఎంతగానో ఆదరించారు.

ఉద్యోగం రాబడి వగైరాల గురించి ఇంకా అందులోని సాధక బాధకాల గురించి అల్లుణ్ణి అడిగి తెలుసుకున్నాడు.

శ్రీమతి శాంభవి భర్త దగ్గరకు సిగ్గుతో రాకపోగా తలుపుచాటునుండే తన్మయత్వంతో భర్తను చూసింది. ఎలా ఉన్నారంటూ కళ్ళసైగలతో అడిగింది.

అత్తగారు భాగ్యం అల్లుడికేవో పిండివంటలు చెయ్యాలని వంటగదిలోకి, మామగారు సోమేశం ఏవో తేవాలని మార్కెట్‌కి వెళ్ళిపోయారు.

టి.వి. పెట్టి భర్తతో బోర్ కొట్టకుండా ఇది చూస్తూ వుండండి అంది. లేచివెళ్ళి ఆమె జడపట్టి లాగబోయాడు. ఆమె లోనికి వెళ్ళిపోయింది. స్నానం చేసి నీట్‌గా బట్టలు ధరించి కొప్పులో మల్లెలు పెట్టుకుని బొట్టు కాటుకతో కంట్రీ బ్యూటీలాగా వచ్చి ఘటికాచలానికి శాంభవి కనిపించింది.

భార్యని నఖశిఖ పర్యంతం నమిలి మింగేసేలా చూశాడు. భర్త చూపులు తట్టుకోలేకపోయింది శాంభవి.

వెంటనే ఇంట్లో వున్న అత్తగారు గుర్తుకొచ్చి ''సారీ శాంభవీ! నిన్ను నేను చాలా డిజప్పాయింట్ చేశాను. మేట్నీ సిన్మాకెళ్దామా!'' అన్నాడు.

ఆమె ''భోజనం చేశాకా కాస్సేపు రిలాక్సై వెళ్దాం లెండి'' అంది.

పన్నెండుగంటలకే ఘటికాచలరావు షడ్రసోపేతమైన భోజనం చేశాడు. భుక్తాయాసం ఒకప్రక్క, ప్రయాణ బడలికలవల్ల పడకగదిలో విశ్రమించాడు.

గంటదాకా వళ్ళు తెలియకుండా అతనికి నిద్రపట్టేసింది. టీ తాగి భార్యను రెడీ అవ్వమని చెప్పి సినిమాకి బయల్దేరాడు రెండు గంటలవేళ. చూసింది హిందీ మూవీ. తిరిగి ఆ దంపతులు ఇంటికి చేరేటప్పటికి ఆరు గంటలైపోయింది.

ఫస్ట్‌నైట్ కార్యక్రమ ఏర్పాట్లు సోమేశం చెయ్యాలనే ప్రయత్నం జరుగుతోంది. వాళ్ళకి ఆనవాయితీ పిల్ల ఇంట్లో ఫస్ట్‌నైట్ జరపడం లేదు. కాని పెండ్లై ఇన్నాళ్ళై ఇంకా కార్యం చెయ్యకపోతే ముందు ముందు ఇబ్బందులు రావచ్చునని అతని ఆలోచన.

## నానీలు

మధ్యతరగతి
జీవనం?
వనరు పరిమితం
కలలు అపరిమితం

సేవయే జ్ఞానం
స్వార్థమే అజ్ఞానం
బాధే దుఃఖం
ఆనందమే పరమార్థం!

'సీల'జారితే
బండి పడుతుంది
మరి 'శీలం' జారితే
బ్రతుకు చెడుతుంది!

పంట పాడయితే
ఒక ఏడాది నష్టం
వ్యవస్థ పాడయితే
తరతరాలు కష్టం!

బానిసలకు
బాధలెక్కువ
స్వతంత్రులకు
బాధ్యతలెక్కువ!

నిజాన్ని నిప్పుగా
మార్చితే - అది
'వావిలాల'గా
రూపాంతరం చెందింది!

టి.సాంబశివరావు

స్నానం చేసి లుంగీకట్టుకుంటూండగా శాంభవి భర్త వున్న గదిదగ్గరకొచ్చి తలుపుచాటున నిలబడిపోయింది. ఏమీ మాట్లాడటంలేదు. అత్తమావల మాటలు ఆగిపోయాయి.

ఘటికాచలరావు ''ఇలా ఇంకా కొత్త పెళ్ళికూతుర్లా అక్కడే నిలబడితే ఎలా'' అన్నాడు.

ఆమె ''సారీనండీ! నేను మూడు రోజులదాకా ఇంట్లోకి రాకూడదండీ'' అంటూ చావుకబురు చల్లగా చెప్పింది.

బట్టలు జిప్ బ్యాగులో సర్దుకుంటూ ''బ్యాడ్‌లక్ నేవస్తా! కొద్దిగా పెండింగ్ వర్క్ వుంది. ఎలాగూ రేపూ ఎల్లుండీ సెలవేకదా! అదికాస్తా చేసి పారేస్తా!'' అని చెప్పి ప్రయాణం అయ్యాడు.

ఇంటికి రాగానే విషయం తెలిసి నొచ్చుకుంటూ సోమేశం ఏంజేస్తాం అని భార్య భాగ్యమ్మకు నచ్చ జెప్పాడు.

తలుపుచాటునుండే బైకుమీద బెళ్తున్న భర్తకు టాటా చెప్పింది శాంభవి. చీకటి పడకుండానే ఇంటికి తిరిగి వచ్చిన కొడుకును చూసి పూర్ణానందం, అఖిలమ్మలు ఆశ్చర్యపోయారు. జరిగింది విని వాళ్ళనోళ్ళు మూత పడ్డాయి.

❖ ❖ ❖

మొదటిరాత్రి ముచ్చట తీరనందున, ఆషాఢమాసం వచ్చేస్తోందని భార్యా భర్తల్ని ఎలాగైనా కలపాలని శాంభవిని పుట్టింటినుంచి తొలిసారి తీసుకొచ్చారు. గర్భాదానానికి అఖిలమ్మ, ఆమె భర్త పూర్ణానందం.

ఏర్పాట్లలో భాగంగా బ్రాహ్మడిని ఇంటికి పిలిపించారు. అతగాడు చాలా బిజీ ఆర్టిస్టు. క్షణం తీరికలేని బహువ్యాపకాల పెద్దమనిషి. ఒక ప్రక్క జాతకాలు, ముహూర్తాలు, పూజా కార్యక్రమాలు, వ్రతాలు, గృహ వాస్తు వగైరాలకు తోడు మరోప్రక్క వ్యాపారం.

అనుమానం వచ్చి ''పూర్ణానందం గారూ! మీరు ఈరోజున గర్భాదాన కార్యక్రమం పెడుతున్నారు బాగానే వుంది. తీరా వ్రతాలు కార్యక్రమం ముచ్చట్లు గట్రా జరిపించేశాక చుట్టాలు దండయాత్ర ఒకవేళ మీ ఇంటిమీద చేశారే అనుకోండి వాళ్ళ కలయిక మాట హుళక్కేకదా! అది జరగలేదని అన్నీ చేయించుకుని డబ్బివ్వనంటే కుదరదు. అంతిమ నిష్ఠూరంకన్నా ఆది నిష్ఠూరం మేలు ఏమంటారు'' అని అడిగేశాడు.

సోమయాజులుతో ''అటు సూర్యుడిటు పొడిచినా ఈరోజు నా కొడుక్కీ కోడలికీ ఆ కార్యక్రమం జరిపిస్తాను సరేనా! నువ్వు ముందు బయల్దేరి'' రమ్మన్నాడు.

''మంచిది ఆ మాటన్నారు. సరిగ్గా ఏడుగంటలకు సాయంకాలం టంక్చన్‌గా వస్తా!''

పూర్ణానందం దంపతుల పూజకు పూలు, పళ్ళు ఇంకా ఎన్నో సరుకులు తెప్పించేశాడు. స్వీట్స్, హాట్స్ వగైరాలు వచ్చి చేరాయి. ఘటికాచలం ప్రొద్దున్నెప్పుడో ఆఫీసుకెళ్ళినవాడు ఆరున్నరకు ఇంటికి తిరిగివచ్చాడు. స్నానం అవీ చేసి కొత్తబట్టలు కట్టుకొమ్మన్నారు పూర్ణానందం అఖిలమ్మలు. అలాగే చేశాడు.

శాంభవి తానీరోజు భర్తతో కలవబోతున్నానని గంపెడాశతో వుంది. ఘటికాచలం తల్లి మిగిలిన ఆమె తోటికోడలు సదానందం భార్య, మిగిలిన ముత్తైదువులు మంచాన్ని డెకరేట్ చెయ్యడానికి పూలు గుట్టగా పోశారు. సోమయాజులు తాను చెయ్యాల్సిన దంపతి పూజా వగైరా అన్నీ చేసేసి తనకు రావల్సింది దండుకుని పట్టుకు చెక్కాపోయాడు.

ఇక అసలు కార్యక్రమానికి మంచం అలంకారం మిగిలివుంది. అంతే ఈలోగా అఖిలమ్మ తల్లికి కాలు ఫేక్చరయ్యిందట ప్రొద్దున్నే. ఆమె తోడబుట్టిన అన్న ఆమెకు సిమ్మెంటు కట్టు కట్టించి లోనికి తీసుకొచ్చి అదే మంచంమీద పడుకోబెట్టాడు. అందరి ఉత్సాహం నీరుగారిపోయింది.

మరునాడైనా ఆ భార్యాభర్తల్ని కలపాలని పూర్ణానందం అఖిలమ్మలు ఆలోచనలో పడ్డా. ఇక రేపైతే ఏటువంటి పట్టింపులు ఉండవు అనుకున్నారు. సోమయాజులుని రేపు ఫస్ట్‌నైట్ వేరేచోట చేయించవచ్చా అని కొడుకు సెల్ ద్వారా అడిగాడు.

ఆయనగారు నిరభ్యంతరంగా జరిపించేయండి. అయిన ఆలస్యం ఎలాగూ అయ్యింది. ఆఖరికి దగ్గర్లో ఏదన్నా లాడ్జింగైనా పరవాలేదు అంటూ మరో ఆల్టర్నేట్ సూచించాడు. దగ్గరున్న టౌన్‌లో ఓ మోస్తరు లాడ్జిలో మంచి రూమ్ బుక్ చేయించి కొడుకు శోభనం అయ్యిందనిపిద్దాం అనుకున్నాడు.

ఘటికాచలం రాత్రి ఇంటికొచ్చేదాకా ఆ విషయం తండ్రి కొడుక్కి చెప్పలేదు. తీరా పూర్ణానందం విషయం చెప్పాక ఘటికాచలం భార్యతో లాడ్జిలో తొలిరేయి గడపడానికి ససేమిరా ఒప్పుకోలేదు తల్లీతండ్రి ఎంతో చెప్పి ఒప్పించేటప్పటికి తాతలు దిగొచ్చారు.

శాంభవి ఘటికా చలం బండిమీద టౌన్‌కి వెళ్ళి లాడ్జ్‌లో ప్రవేశించేటప్పటికి పదిగంటలయ్యింది. ఆ ముచ్చట్లూ ఈ ముచ్చట్లూ చెప్పుకుంటూ గతస్మృ

తులు నెమరేసుకుంటూ ఒక్కటవ్వబోతున్న వేళ పోలీస్ రైడింగ్ జరిగింది.

బట్టలు మార్చుకోవాల్సి వచ్చింది. రూమ్ తలుపు కొట్టి వచ్చిన ఎస్.ఐ కానిస్టేబుల్స్ ముగ్గురూ ఛండ శాసనులు. నడవండి అని అందరితోబాటే ఈకొత్త జంటనూ స్టేషన్‌కి జీప్‌మీద ఎక్కించుకుని తీసుకుపోయారు.

ఆలస్యం చెయ్యకుండా తన సెల్‌ఫోన్ ద్వారా పోలీస్ రైడింగు గురించి ఇటు తండ్రికి, అటు మావగారికి చెప్పి, ఎందుకైనా మంచిది వెడ్డింగ్ కార్డు తీసుకు రమ్మన్నారు. అరెస్టు చేసి సెల్‌లో కూర్చోబెట్టాడు ఎస్సై దొరికిన జంటల్ని.

ఒకరిద్దరు ప్రాస్టిట్యూట్స్‌ని, విటుల్ని కానిస్టేబుల్ సెల్‌లో పెట్టి కుమ్ముతున్నారు.

ఆ ఆడవాళ్ళు ''మీ జిమ్మడ మీ పోలీసోళ్ళు మా దగ్గరెంత సొమ్ము మింగుతున్నారు'' అంటూ తిట్లూ శాపనార్థాలు పెడుతున్నారు.

పూర్ణానందం, సోమేశం రాత్రివేళ పడుతూ లేస్తూ ఆటో కట్టించుకుని పోలీస్ స్టేషన్‌కొచ్చారు. ఘటికాచలానికీ, శాంభవికీ జరిగినదానికి తల తీసేసినట్లయ్యింది. ఆమె ఒకటే ఏడుపు.

ఎలాగైతే వియ్యంకుళ్ళిద్దరూ పెళ్ళి శుభలేఖలు, పెళ్ళి ఫొటోలు చూపితే బెయిల్ పేపర్స్ మీద ఆ ఇద్దరి సంతకాలూ చేయించి వదిలారు. తలవంపులైనందుకు ఆ నలుగురూ స్టేషన్ బైటకువచ్చారు. లాడ్జికెళ్ళి తన బైక్‌మీదొస్తానని ఘటికాచలం వెళ్ళిపోతే మిగిలిన ముగ్గురూ ఆటోలో బయల్దేరారు.

❖ ❖ ❖

సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఘటికాచలం పదికిలోమీటర్ల దూరాన గల నగరంలో పని చేస్తాడు. రోజూ లంకమేత గోదారవి ఈత అన్న చందాన అతని నిత్యకృత్యం. జీతపురాళ్ళ ఆనందమే ఆ పని చేయిస్తున్నది.

అత్తవారిల్లు ఉత్తరాన వున్న ఒక మాదిరి పల్లెటూరు. అది ఆరు కిలోమీటర్లుంటుంది. పడమటి దిక్కు చిన్న సాధారణ టౌను, మండలకేంద్రం. దక్షిణ దిక్కున వున్నది ఘటికాచలం వాళ్ళ ఊరు. ప్రొద్దున్న లేచినది మొదలు ఘటికాచలం అంతా ప్రణాళికాబద్ధంగా అనుదిన కార్యక్రమాలు రూపొందించుకుని ఆఫీసుకి వెళ్తాడు.

తండ్రి పూర్ణానందం ఆ కుటుంబానికి పెద్ద. ఆ ఊళ్ళోగల సాధారణ పెద్దలలో తనూ ఒకడు. అతని అన్నదమ్ములు నలుగురు. పెద్ద తమ్ముడు సదానందం మిల్లులో గుమాస్తాగా పనిచేస్తాడు. అతనికి ఇద్దరాడ పిల్లలు.

రెండవ వాడు పోలియో వచ్చి ఒక కాలు చచ్చుపడి పోయింది. అతను సోమానందం. తల్లితోబాటు ఒక గదిలో వుంటాడు. పెళ్ళిచేసుకోలేదు. మూడోవాడు వెంకటానందం పెళ్ళైంది, ఒక ఆడబిడ్డకు తండ్రి. ఇంట్లోనే హాల్లో ఒక చోట దర్జీపనిచేస్తాడు.

ఆ ఇంటికి ఎప్పుడూ చుట్టాల తాకిడి అధికం. తలో రెండెకరాల పొలం వారి స్థిరాస్తి. ఎవరి పొలం వాళ్ళు పండించుకుంటూ కాలక్షేపం చేస్తుండగా సోమానందం రెండెకరాలు పూర్ణానందమే సాగుచేసి పంట అతనికిస్తాడు. తండ్రి అతనికి పదిహేడవ ఏటే కాలం చేశాడు. అప్పట్నుంచీ పూర్ణానందమే ఆ ఇంటికి పెద్ద దిక్కు అయ్యాడు.

ఆషాఢమాసం వెళ్ళాక కొడుకుతో పూర్ణానందం ''అబ్బాయ్ పట్టణానికి తీసికెళ్ళి నీ భార్యని వేరే కాపురం పెట్టుకో''మని సలహా ఇచ్చాడు.

అందుకు అఖిలమ్మ అంగీకరించలేదు.

ఘటికాచలం కూడా ''నాన్నా ఇంకా నా చదువుకైన అప్పు సొంతం తీరలేదు. ముందు బాకీలు జమచేసి అప్పుడు చూద్దాంలే'' అన్నాడు.

పూర్ణానందం కొడుకు మాటకు ఎదురుచెప్పలేదు. కాని ''అబ్బాయ్ మా కోసం నీ సుఖాన్ని త్యాగం చెయ్యొద్దు. కోడల్ని తీసుకెళ్ళి దాన్ని సుఖపెట్టకుండా ఎన్నాళ్ళిలా ఈ ఇంటికోసం తాపత్రయపడతావు. ఒక అచ్చటా ముచ్చటా తీరకుండా ఆడదాని ఉసురోసుకోకూడదు'' అన్నాడు.

మావగారు, భర్త వున్న హాలులోకి రాకుండా తలుపు చాటు నుండే శాంభవి ''మావయ్యా మిమ్మల్ని అందర్నీ వదిలేసి మా సుఖం చూసుకుంటూ మేంవుండలేం! అత్తయ్య ఆస్మా పేషెంట్. ఒకవేళ అప్పులవీ తీరాకా వేరుపడ్డకాపురం అంటూ పెట్టుకుంటే మిమ్మల్నిద్దర్నీ తీస్కెళ్ళిపోతాం! అంతా కలిసే ఉందాం, కలిసే తిందాం!మీమానాన మిమ్మల్ని వదిలేసి మా స్వసుఖాలు చూసుకునేటంత స్వార్థం నాకు గాని, మీ అబ్బాయికి గాని లేవు'' అంది.

కోడలి దొడ్డ మనసుకి అఖిలమ్మ ఆనందభరితురాలై శాంభవిని కౌగిలించుకుంటూ ''నా తల్లే! నా ఆయువు కూడా పోసుకుని పదికాలాపాటు నువ్వు సుఖంగా ఉండాలమ్మా'' అంది.

''శనివారం, ఆదివారం మళ్ళా సెలవులొస్తున్నాయి

గదా అబ్బాయ్! నువ్వూ, కోడలూ ఎక్కడికన్నా హనీ మూన్ పేరుతో గడిపిరారాదూ'' అన్నాడు పూర్ణానందం.

అతని ఉద్దేశం ఒకటే ఈ రకంగానన్నా ఆ భార్యా భర్తలు కలుస్తారనే ఆశ.

శాంభవి భర్తవైపు చూసి తలుపుచాటునుండే ఊ చెప్పండి అన్నట్లు కనుసైగ చేసింది.

వెంటనే ''ఈ రాత్రి ట్రైన్‌కే వైజాగ్ వెళ్తాం'' అన్నాడు.

శుక్రవారం రాత్రే తత్కాల్ టిక్కెట్లు దొరికితే రెండు బుక్‌చేసుకొచ్చాడు ఘటికాచలం.

శనివారం ప్రొద్దున్న ట్రైన్ దిగి లాడ్జికి ఆటో చేసుకు వెళ్ళిపోయారు.

అక్కడ కౌంటర్లో రూమ్‌బుక్ చేస్తూ డబ్బివ్వ బోతున్న ఘటికాచలాన్ని గుర్తించి అతని స్నేహితుడు ''ఎన్నాళ్ళైందిరా నిన్ను చూసి నడువు ఇంటికివెళ్దాం. రేపు రాత్రి అటునుంచి అటు వెళ్ళిపోదువుగాని'' అంటూ తన ఇంటికి తీసుకు చక్కా పోయాడు.

అతనికి లాడ్జి ఓనర్ కొడుకు మిత్రుడైనందుకు అత గాడేం అడ్డుచెప్పలేదు. స్నానపానాలు, టిఫిన్లు గట్రా చేసి అరకు, భీమిలి టాక్సీ కట్టించుకుని వెళ్ళి చూసి వచ్చారు. రాత్రి తన బెడ్‌రూమ్‌లో ఘటికాచలం దంప తులను నిద్రించమని, తాము ఆరుబైట వసారాలో పడుకుంటాం అని అన్నాడా స్నేహితుడు.

శాంభవి బాగా టైర్ అయిపోయింది. అయినా ఇద్దరూ అప్పటిదాకా స్పర్శ సుఖానికి పరిమిత మయ్యారు. రాత్రి భార్యగా తాను భర్త కౌగిలిలో కలిసి పోవచ్చు అనుకుంది శాంభవి. నిజానికి కౌగిలింతలతో ప్రారంభమైన సరసం కలయిక జరక్కుండానే అవాంత రం వచ్చేసింది వానరూపంలో.

వసారాలో బాగా జల్లుపడి ఘటికాచలం స్నేహి తుడు, అతని భార్య, కూతురు ముద్దైపోయి తలుపు కొట్టారు. ఆవిధంగా మళ్ళీ మళ్ళీ సంసార సుఖానికి అంతరాయం కలిగింది శాంభవికి.

తెల్లవారి స్నానపానాలు, టిఫిన్ గట్రా చేసి సింహా చలం, కైలాసగిరి, ఇందిరాజులాజికల్ పార్క్, ఉడా పార్క్, రామకృష్ణా బీచ్ చూసి బుద్ధిగా ట్రైన్ ఎక్కాల్సి వచ్చింది. సోమవారం తెల్లవారి భార్యాభర్తలిద్దరూ ఆటో దిగి ఇంట్లోకి అడుగుపెట్టగానే పూర్ణానందం ఎదు రయ్యాడు.

అఖిలమ్మ కొడుకూ కోడలూ వచ్చారని ఆనం దంగా ఇంట్లోంచి వచ్చింది. ''అమ్మా ప్రయాణం బాగా జరిగిందా! లాడ్జిలో వసతులయ్యా బాగున్నాయా!

## దూరంగా...

ఈర్ష్యలకు దూరంగా
ద్వేషాలకు దూరంగా
మోసాలకు దూరంగా
స్వార్థానికి దూరంగా
నటనలకు దూరంగా
వాన చినుకులు
వలపు చిలుకుతూ

ఆత్రం శశికిరణ్

ఆనందంగా గడిపారా అని ఆరా తీసింది. విషయం ఇంకా నాన్నకుడదని శాంభవి జరిగింది జరిగినట్లు అత్తగారి చెవిలో ఊదింది. ఘటికాచలం ఆఫీసుకు వెళ్ళాల్సి ఉందని తన రొటీన్ కార్యక్రమాల్లో లీనమై పోయాడు. అఖిలమ్మ నీరుగారిపోయింది.

సోమయాజులు పూర్ణానందం తల్లి దగ్గరకొచ్చి ''అమ్మా! మేం కాశీయాత్రకి స్పెషల్ ట్రైన్ వేశాము. మీరూ మీ కొడుకూ కోడలూ ముగ్గురూ వస్తానంటే మూడే సీట్లు మాత్రం మిగిలివున్నాయి'' అంటూ విష యం చెప్పాడు. ఆమె పెద్ద కొడుకుతో చెప్పమంది సోమయాజుల్ని.

సోమయాజులు విషయం చెప్పగానే పూర్ణానందం తండ్రికి అక్కడ గంగానదిలో పిండప్రదానం చెయ్యొచ్చునని అలా చేస్తే పుణ్యాలోకాలు ఆ ప్రేతాత్మకి లభిస్తాయని అలాగే అని ముగ్గురుకీ సరిపడా టిక్కెట్లకు డబ్బు ఇచ్చేసాడు.

నాన్నమ్మను, తల్లిదండ్రులను ట్రైన్‌లో ఎక్కించి వచ్చాడు ఘటికాచలం. వస్తూ వస్తూ తమకు మొదటి రాత్రి జరుపుకోడానికి సమయం, స్థలం ఇప్పుడు చిక్కిందని పూలు, స్వీట్సూ కొని తెచ్చాడు.

భర్తరాకను శాంభవి తలుపు చాటునుండి గమనించింది. రావడమే తడవుగా తలుపు మూసే సింది. ఘటికాచలం ఆనందంగా తెచ్చిన పూలన్నీ పెళ్ళాంమీద పోసి పుష్పాభిషేకం చేశాడు. తలుపుచాటు తన్మయత్వానికి స్వస్తి చెప్పమని భార్యను కౌగిలిలో బంధించాడు. ■